నేటి దినపత్రిక సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్
ఆదివారం
31 డిసెంబరు
2023
పేజీలు 8





- తాడికొండలో ఎన్నికల విజయ శంఖారావం పూరించిన మేకతోటి సుచరిత
- వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్
- తాడికొండలో బస్సు యాత్రకు అడుగడుగునా అపూర్వ స్పందన
- బస్సుయాత్రకు బ్రహ్మారథం పట్టిన తాడికొండ వైసీపీ శ్రేణులు, ప్రజలు
- మంత్రి జోగి రమేష్, ఎంపీ నందిగం సురేష్, డొక్కా అద్భుత ప్రసంగాలు
- దళితుల్ని బాబు జైల్లో పెడితే జగన్ పార్లమెంటుకు పంపారన్న ఎంపీ నందిగం
- రేపో మాపో జైలుకు వెళ్లనున్న చంద్రబాబు అంటూ మంత్రి జోగి రమేష్ ఎద్దేవా
- సుచరితను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్న డొక్కా, కత్తెర

# దద్దరిల్లిన తాడికొండ

తాడికొండ సమన్వయకర్త, ఎమ్మెల్యే సుచరిత ఎన్నికల శంఖారావం పూరించారు. సుచరిత ఆధ్వర్యంలో తాడికొండలో చేపట్టిన వైసీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యింది. తాడికొండ అడ్డరోడ్డు నుంచి తాడికొండ బస్టాండ్ సెంటర్ వరకు సాగిన పాదయాత్రలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బస్సు యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. సుచరిత తొలిసారిగా చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. వైసీపీ ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ నాయకులు ముక్తకంఠంతో సుచరిత గెలుపునకు పిలుపునిచ్చారు. వైసీపీలో ఇదే ఊపు కొనసాగితే తాడికొండలో సుచరిత గెలుపు నల్లేరుపై నడకే అని విశ్లేషకులు భావిస్తున్నారు. 3లో...

# షర్మిల వెంటే నడుస్తా..

- షర్మిల ఏ నిర్ణయం తీసుకున్నా ఓకే
- నేను ఎంతో పోగొట్టుకున్నాను!
- లోకేష్‌ను ఓడిస్తే నాకు న్యాయం జరగలేదు
- నేను ఏ పార్టీలో ఉంటానో కాలమే నిర్ణయిస్తుంది
- మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సంచలన ప్రకటన



నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

వైతెపా అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్‌కు వెళ్లేది నిజమే అయితే.. తానూ ఆమె వెంటే నడుస్తానని ఇటీవల ఎమ్మెల్యే పదవికి, వైకాపా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''నేను ఏ పార్టీలో ఉంటాననేది కాలమే నిర్ణయిస్తుంది. వైకాపాకు నేను ఎంత సేవ చేశానో నాకు తెలుసు. నేను సర్వస్వం పోగొట్టుకున్నాను. ఇకపై వైఎస్ షర్మిల వెంట నడుస్తా. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే ఉంటా. వైకాపాకు సిద్ధాంతాలు ఉండాలి. మంగళగిరి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. రూ.1200 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి రూ.120 కోట్లను మాత్రమే కేటాయించారు. నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేశా. 50 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపించా. స్వయంగా నేనే రూ.8 కోట్ల వరకు బయట అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు ఇచ్చాను. లోకేశ్‌ను ఓడించిన నాకు సహకారం అందించకపోతే ఎలా? నేను ఎవరినీ నిందించడం లేదు. నిధులు మంజూరు చేస్తానని నాకు ధనుంజయ రెడ్డి చాలా సార్లు సందేశాలు పెట్టారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా ఇంకెప్పుడు నిధులు మంజూరు చేస్తారు. రాజీనామా ఆమోదించకపోవడం అనేది వాళ్ల ఇష్టం. నేను స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చా. ఎవరు గెలవాలని 3లో...

## మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

గుడివాడ, మచిలీపట్నం మున్సిపాలిటీల్లో అమృత్ పనులు వేగవంతం చేయాలి



3లో...

## కదంతొక్కిన అంగన్వాడీలు

19వ రోజుకు చేరిన సమ్మె

మంత్రి విడదల రజనిని కలిసి వినతి



3లో...



## ఏ కష్టమొచ్చినా మీకు తోడుగా ఉంటా

తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్



## బహిరంగ వేడుకలకు అనుమతుల్లేవు

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ వెల్లడి

## దళితుడా ! మేలుకో ! ఆత్మగౌరవం కాపాడుకో !



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాబోవు ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు తమ హక్కులను సాధించుకునేలా, ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేలా, అప్రమత్తంగా ఉండాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మోరి జాతరలో అమాయకమైన మేకలనే బలిస్తారు, సింహాలను కాదు అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హితబోధను గుర్తు పెట్టుకొని రానున్న ఎన్నికల్లో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. 55 నెలల వైకాపా పాలనలో దగా పడ్డది, దిగాలు పడ్డది ఎస్సీ, ఎస్టీలే అన్నారు. తెలుగు నేలపై కనీవినీ ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీలు ప్రాణాలు కోల్పోయారన్నారు. డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు, పులివెందుల నాగమ్మ నుంచి గుంటూరు రమాకాంత్ భూక్యా వరకు దాష్టీకానికి గురయ్యారన్నారు. పోలీస్ స్టేషన్లో శిరోముండనాలు ,ఎస్సీ ఎస్టీల ముఖాలపై మూత్ర విసర్జన సంఘటనలు అనాగరికంగా జరిగాయన్నారు. 27 రకాల సంక్షేమ పథకాలు ఎత్తివేసారని, దాదాపు 50 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారన్నారు. దళితులపై అక్రమ కేసులు పెట్టి ఆంధ్రప్రదేశ్ నుంచి పక్క రాష్ట్రాలకు వెళ్ళగొట్టారన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పరిస్థితులలో దళితులంతా ఐక్యంగా మేల్కొని హక్కులను సాధించుకోవాలని, ఆత్మగౌరాన్ని కాపాడుకోవాలని హెచ్చరించారు. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దళితుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు, దళితుల సత్తా ఏమిటో చూపిస్తామని బాలకోటయ్య ప్రకటించారు.

## డప్పు కళాకారుడు రవి మృతి



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు బీసిపోగు ఆనందరావు (లాలూ)మూడవ కుమారుడు చర్మకారుడు,డప్పు కళాకారుడు బీసిపోగు రవి(60) శుక్రవారం రాత్రి మృతి చెందారు.ఈయన 15 ఏళ్ల క్రితం లాలూ థామస్ డప్పు కళాకారుల సంఘాన్ని స్థాపించి ఆ సంస్థ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అనేక మందికి ఉపాధి కల్పిస్తు గ్రామంలో ఎంతోమందిని డప్పు కళాకారులను తయారు చేశారు. ఈయన నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా 2016వ సంవత్సరంలో విజయవాడలో పుష్కరాలలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో తెలుగు తల్లి అవార్డును అందుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు,భార్య ఉన్నారు.

## విద్యార్థులకు విద్యా జోడి మెటీరియల్ అందజేత



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: విద్యా వ్యవస్థపై జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు గొప్పవని ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే 94 మంది విద్యార్థులకు ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు చేతుల మీదగా శనివారం విద్యా జోడి మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెన్నకేశవులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు గొప్పవన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి,వైసీపీ నాయకులు,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పినపాటి అనిల్ కుమార్,ఎంపీటీసీ సభ్యురాలు చెక్కా సీతమ్మ,వైసీపీ నాయకులు వీరమల్లు కార్తికేయ పాల్గొన్నారు.

## సీఎంజగన్ పాలననుచూసిప్రజలుఅసహ్యించుకుంటున్నారు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు జగన్ మోహన్ రెడ్డి ప్రజలను సక్రమంగా పాలించవలసినది పోయి... అస్మర్థత, అవినీతి, అరాచక పాలనను సాగిస్తూ ... దీని నుండి ప్రజలను దారిమలించేందుకు... ప్రతి ఒక్కరిపై దాడులు... హక్కుల కోసం వెలిగెత్తి రోడ్లపై ఆడుతున్నారు... అంగన్వాడి కార్యకర్తలను హింసించడం.. చూస్తుంటే... జగన్ పరిపాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని... బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ అన్నారు. శనివారం గుంటూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅసమర్థుని పాలనలో రాష్ట్రం ఉంది.ఉద్యోగులందరిని రోడ్డు మీదకు తీసుకొచ్చారన్నారు సిఎంను ప్రసన్నం చేసుకొని తిరుపతి సీటు తన కొడుకు తీసుకోవటం కోసం టిటిడి నిధులను ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి పక్కదారి పట్టిస్తున్నారన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇచ్చిన ఇళ్ళ స్థలాల పట్టాలపై వెంకటేశ్వరస్వామి తో పాటు జగన్ తన ఫోటో వేయించు కోవడం సిగ్గుచేటు అన్నారు. పట్టా పై ఒకపక్క కలియుగ ప్రత్యక్ష దైవం చిత్రపటం ఉంటే మరోవైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫోటో పెట్టుకునే స్థితికి దిగజారారాఅని ప్రశ్నించారు.జగన్ క్రిస్టియన్ మతం పేరుతో కుట్రపూరితంగా దుర్మా ర్గపు ఆలోచనలతో హిందూ ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడన్నారు. హిందూ ద్రోహి సిఎం జగన్.అ కనీస ధర్మాన్ని కూడా పాటించడం లేదు. క్రిష్టియన్ మిషన్ నిధుల ను రాష్ట్ర అభివృద్ధికి తరలించగలరా. వక్ఫ్ బోర్డు నిధులు మళ్ళించగల దమ్ము ధైర్యం ఉందా. కొన్ని సంస్థలతో కలిసి కుట్రతో ధర్మాన్ని నాశనం చేస్తు న్నారు. వచ్చే ఎన్నికల తర్వాత దేశంతో పాటు రాష్ట్రంలో రామరాజ్యం రాబోతుంది. వెంటనే ఇళ్ళ పట్టాలపై సిఎం ఫోటో తొలగించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ల్యాండ్, లిక్కర్, శాండ్, మాఫియాతో రాష్ట్రం నిండిపో యిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేస్తూ రాష్ట్రం లో వైసీపీ నేతలు అవినీతి మయంగా మారిపో యారు, దోపిడీ విధానాలతో, అక్రమ కేసులు, పెట్టి ప్రజలని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.మద్యం పేరుతో తాకట్టు పెట్టి నిధులు తెచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్.రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తే ఆప్రాంతం నిర్వీర్యం చేసే పరిస్థితి నెలకొంది.ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో ప్రయాణం చేస్తాడు కానీ భూమిపై ఉన్న వృక్షాలను నరికివేసి పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్నారు.డబ్బులు డిపాజిట్ చేయించుకొని వైసిపి ఇంఛార్జి పదవులు ఇస్తున్నారు.వాళ్ళు ఓడిపోతారని తెలుసు.వచ్చే ఐదేళ్ళ పాటు పార్టీని నడపటానికి ఇప్పుడు నుండే వసూలు చేస్తున్నారు.ఎమ్మెల్యేలను మార్చినంత మాత్రాన ఉపయోగం ఉండదు.ముఖ్యమంత్రి రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకోసం ఎమ్మెల్యే సీట్లను మార్చడం కాదు. ప్రజలే ముఖ్యమంత్రి ని మార్చి వేయాలని పక్కాగా నిర్ణయం తీసుకున్నారు.ప్రజా వేదిక కూల్చివేసిన ముఖ్యమంత్రి ని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి పీఠాన్ని కూల్చటానికి ప్రజలు సిద్ధపడిపోయారు. సమావేశంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, బిజెపి పబ్లిసిటీ అండ్ లిటరేచర్ రాష్ట్ర కన్వీనర్ పాలపాటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రోడీకరించి వర్గీకరిస్తేనే ఉజ్వల భవిష్యత్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విభిన్న వర్గాల వినియోగదారులు, వారి అభిరుచులు, వారి అవసరాలను గుర్తించే క్రమంలో సమాచారాన్ని సేకరించడం... వాటిని క్రోడీకరించి వర్గీకరిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెన్నైలోని డీఎన్ఈజీ టెక్ మెడోస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డేటా సైంటిస్ట్ డాక్టర్ ఈ.డీ.బూబలన్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో " ఎండ్ టు ఎండ్ డేటా సైన్స్" అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డేటా సైంటిస్ట్ డాక్టర్ ఈ.డీ.బూబలన్ మాట్లాడుతూ వినియోగదారుల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, సూచనలు, సలహాలతో కూడిన నివేదికలు రూపొందించే డేటా సైంటిస్ట్లకు ఇటీవల కాలంలో డిమాండ్ విపరీతంగా పెరుగుతోందన్నారు. ముఖ్యంగా ఈ-కామర్స్, ఐటీ రంగ సంస్థల్లో డేటా సైంటిస్ట్ల కొరత ఉందన్నారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ వంటి స్పెషలైజేషన్లు చదివి స్టాటిస్టికల్ అనాలిసిస్ సిస్టమ్, హడూప్ వంటి తదితర సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లలో శిక్షణ పొందితే డేటా సైంటిస్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన డేటా సైంటిస్ట్ వినోత్ కుమార్ మాట్లాడుతూ మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ రంగాలలో పరిశోధనలు పెరిగినట్లైతే మానవాళికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. దీనిపై యువత దృష్టి సారించాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టుల పైనేకాకుండా ప్రాథమిక సైన్స్, మేథమేటిక్స్ విషయాలపై అవగాహనతో ఉంటే ఎంతో మంచిదని తెలిపారు. భవిష్యత్తులో ఈ విజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమ్మూరి రత్తయ్య సదావర్తి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : కొమ్మూరి రత్తయ్య సదావర్తి దాతల ఆశయం మేరకు కొమ్మూరి రత్తయ్య సదా వతి ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొమ్మూరి సుబ్బారావు చేతుల మీదుగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం 150 మంది సాధువులు ,పేదలు ,వికలాంగులకు దుప్పట్లు ,అన్నదాన కార్యక్రమం జరిగింది. రత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండర్ మెంబర్ కొమ్మూరి సుబ్బారావు మాట్లాడుతూ తన పూర్వీకులు దాతృత్వం కారణంగా ప్రస్తుతం పేదలకు దుప్పట్ల పంపిణీ అన్నదానం చేయటం తనకెంతో సంతోషకరంగా ఉన్నదన్నారు. ప్రతి సంవత్సరం పేదలకు దుప్పట్లు అన్నదాన కార్యక్రమం చేయటం ద్వారా పూర్వీకుల ఆశయాలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. మంచి ఆశయంతో కొమ్మూరి రత్తయ్య ఏర్పాటుచేసిన నిధితో పేదలు వికలాంగులు సాధువులకు దుప్పట్లు అన్నదానం చేయటం పలువురికి ఆదర్శనీయమన్నారు. ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి బిపిఎల్ ప్రసాదరావు మాట్లాడుతూ కొమ్మూరి రత్తయ్యను ఆదర్శంగా తీసుకొని పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. అవ్వరు ఆదెమ్మ ధర్మ సత్రం ట్రష్టి అవ్వారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వీకులు బాటసారులకు పేదలకు సాధువులకు సహాయం చేసేందుకు తమ ఆస్తి సర్వస్వం దానం చేసే వారన్నారు. పూర్వీకులను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు రావడం ద్వారా సమాజంలో పేదరికం లేకుండా చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి రత్తయ్య సదావర్తి కార్య నిర్వాహణాధికారి లు కే భవాని ప్రసాద్, సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి శ్రీనివాసరావు ట్రస్ట్ మెంబర్ కొమ్మూరి సుబ్బారావు, అవ్వరు ఆదెమ్మ ధర్మ సత్రం ట్రస్టీ అవ్వారు వెంకటేశ్వరరావు దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేరుకుపోతున్న చెత్త వ్యర్థాలు.. రోగాలు ప్రభలే ప్రమాదం

పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గత నాలుగు రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె నేపథ్యంలో పట్టణం లోని ప్రధాన రహదా రులు, వీధులన్నీ చెత్తాచె దారం వ్యర్ధాలతో నిండి పోయి దుర్గంధం వెదజ ల్లుతున్నాయి. అధికారులు ఉన్న కొద్దిమంది పర్మినెంట్ సిబ్బందితో పనులు చేపిస్తున్న ఎక్కడి చెత్త అక్కడే నిండిపోయి కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



# ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

## చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా

నేటి దినపత్రిక సూర్య, ఎన్టీఆర్ బ్యూరో

ఎన్నికలు, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సీఈవో ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్ డిల్లీరావు, వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా గోదాము భద్రతకు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను కొనసాగించేలా చూడాలన్నారు. డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఏఏపీ ప్రతినిధి కె.పరమేశ్వరావు, బీజేపీ ప్రతినిధి టి.శ్రీకుమార్, బీఎస్పీ ప్రతినిధి ఎం.వినోద్ కుమార్, ఐఎన్‌సీ ప్రతినిధి బి.కిరణ్, టీడీపీ ప్రతినిధి వై.రామయ్య, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి వై.ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కదంతొక్కిన అంగన్వాడీలు

## 19వ రోజుకు చేరిన సమ్మె

## మంత్రి విడదల రజనిని కలిసి వినతి

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన సమ్మె శనివారం 19వ రోజుకు చేరుకుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా వివిధ రూపాల్లో కార్యకర్తలు నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పలుచోట్ల మంత్రుల ఇంటి ముట్టడికి యత్నించారు. గుంటూరులోని శ్యామలనగర్‌లో మంత్రి విడదల రజిని ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. దాదాపు నాలుగు నియోజకవర్గాల నుంచి అంగన్వాడీలు తరలివచ్చారు. ప్రభుత్వం స్పందించే వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమకు కనీస వేతనాలు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అంగన్వాడీల సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి రజని తెలిపారు. అంగన్వాడీలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు.

**మంత్రుల ఇళ్ల వద్ద ఉద్రిక్తత!**

ప్రకాశం జిల్లా మార్కాపురంలో మంత్రి సురేష్ ఇంటిని సైతం అంగన్వాడీలు ముట్టడించారు. మంత్రి సురేష్ ఇంటి ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్వాడీల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. అలాగే ఒంగోలులోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయాన్ని దిగ్బంధించారు. మంత్రి ఉష శ్రీచరణ్ ఇంటి ముట్టడికి కూడా అంగన్వాడీలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వెళుతున్న అంగన్వాడీలను నాలుగో పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. శివారు ప్రాంతంలో వాహనాలను నిలిపి అంగన్వాడీలను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. దీంతో అంగన్వాడీలు స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి ఇంటి ముట్టడికి బయల్దేరిన అంగన్వాడీలను వెస్ట్ చర్చి కూడలి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే బైఠాయించి నినాదాలు చేశారు. ఈ క్రమంలో రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు. విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటి ముట్టడికి అంగన్వాడీలు యత్నించారు.

# దద్దరిల్లిన తాడికొండ

గుంటూరు, మేజర్‌న్యూస్ : తాడికొండలో సామాజిక సాధికార బస్సుయాత్ర పేరుతో వైసీపీ ఎన్నికల భేరి మోగించింది. ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి సుచరిత ఆధ్వర్యంలో తాడికొండ నియోజకవర్గంలో చేపట్టిన తొలి కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. వైసీపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు ఈ సామాజిక సాధికార బస్సు యాత్రకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తొలుత తాడికొండ అడ్డరోడ్డులో రాజ్యసభ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు ముస్తఫా, కిలారి రోశయ్య, శంకర రావు తదితరులతో కలిసి సుచరిత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తదనంతరం తాడికొండ అడ్డ రోడ్డు నుండి తాడికొండ బస్టాండ్ సెంటర్ వరకు సాగిన పాదయాత్రలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

తాడికొండ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు మేకతోటి సుచరిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ తనది తాడికొండ సొంత నియోజకవర్గమని తన తండ్రి వైద్యుడిగా ఫిరంగిపురంలో సేవలందించారని గుర్తు చేశారు. తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండల జడ్పీటీసీగా తన రాజకీయ ప్రస్థానం మొదలయ్యిందని పేర్కొన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తనకు ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని తెలిపారు. మహా నేత మరణించిన తర్వాత జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గుంటూరు వరకు పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తొలి దళిత హోం మంత్రిని చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగన్మోహన్ రెడ్డి పాలనలో పెద్దపీట వేశారని తెలిపారు. దళిత మహిళకు హోం మంత్రి పదవి ఇవ్వడం దేశ చరిత్రలోనే చర్చనీయాంశంగా మారిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో దళిత హోం మంత్రిగా తనకు ఒక పేజీని ముఖ్యమంత్రి జగన్ కల్పించారన్నారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో పాలనలో సమూల మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలకు గుర్తింపు నిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. సైకో పోవాలి అంటూ టీడీపీ వాళ్ళు అంటున్నారని కులాలు, మతాలతో సంబంధం లేకుండా పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌ను సైకో అనడంపై తీవ్రంగా మండిపడ్డారు. సచివాలయ వ్యవస్థతో లక్షలాది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు.

మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ







చంద్రబాబు నాయుడు రేపో మాపో జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. తాడికొండకు సుచరిత ఒక వరమని కష్టకాలంలో ఎవరు ముందుకు రాని సందర్భంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచిన నాయకురాలు సుచరిత అని తెలిపారు. మంచి మనిషి, అకుంఠిత దీక్ష కలిగిన సుచరితను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కుప్పంలో మంచినీళ్లు ఇవ్వలేని చంద్రబాబు ఎయిర్ పోర్ట్ కట్టిస్తానని కుప్పం ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కుప్పంలో బాబు ఓడిపోబోతున్నారని అన్నారు. ఇళ్ల స్థలాలు ఇస్తే ప్రధానమంత్రికి పవన్ కళ్యాణ్ లేఖ రాయడంపై మంత్రి జోగి ఎద్దేవా చేశారు. పవన్, బాబు, కాంగ్రెస్, బీజేపీ అందరూ కలిసి వచ్చినా విజయం వైసీపీదే అని పేర్కొన్నారు. తాడికొండ విజయంతో పాటు 175కి 175 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు.

వైసీపీ నేత కత్తెర సురేష్ మాట్లాడుతూ తాడికొండలో సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి మహిళను సీఎం జగన్ జిల్లా పరిషత్ చైర్మన్ చేశారని మన టార్గెట్ 175కి 175 స్థానాలని అన్నారు. తాడికొండ నియోజకవర్గంలో సుచరిత గెలిస్తే ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినట్లే అని అన్నారు. తాడికొండ నుంచి మొదలుకొని రాష్ట్రం మొత్తం వైసీపీ క్లిన్ స్వీప్ చేయాలని అభిలషించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ సుచరిత మంచి వ్యక్తి అని, తాడికొండలో భారీ మెజారిటీతో సుచరిత గెలుపు ఖాయమని అన్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ శత్రువులు సైతం సుచరితకు సలాం కొడతారని కొనియాడారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి సుచరిత అత్యంత ఆప్తులని తెలిపారు. చంద్రబాబు ఒక కుల రాజధాని నిర్మించాలని భవించారని కానీ సీఎం జగన్ ఎస్సి, ఎస్టీ, బీసీల బాగోగుల కోసం శ్రమిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో ఒక యువతికి వచ్చిన ఓట్లు కూడా పవన్ కళ్యాణ్‌కు రాలేదని ఇక 151 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న జగన్మోహన్ రెడ్డిని ఏం చేయగలుగుతారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తనను జైలుకు పంపిస్తే సీఎం జగన్ పార్లమెంటుకు పంపించారని అన్నారు. వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి డొక్కా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏది చెబితే అది అమలు చేసేందుకు తామంతా సిద్ధంగా వున్నామని అన్నారు. 2019లో ప్రత్తిపాడులో ఓడిపోయాక భవిష్యత్తులో ఎన్నికల రాజకీయం చేయలేనని సీఎం జగన్ మోహన్‌రెడ్డికి తెలియపర్చానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సుచరితను భారీ మెజారిటీతో గెలిపించుకోవడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# షర్మిల వెంటే నడుస్తా..

**మొదటి పేజీ తరువాయి** నిర్ణయిం చేది ప్రజలే. నేను ఏ పార్టీలో చేరినా అదే రోజే నిర్ణయం చెబుతా. గతంలో వైకాపాలోనే ఉంటానని చెప్పి ఇప్పుడు పార్టీని వీడాను. దీనికి సీఎం జగనే సమాధానం చెప్పాలి. చాలా మంది నన్ను ఇతర పార్టీల్లోకి రావాలని ఆహ్వానించారు. వైఎస్ కుటుంబంతోనే ఉన్నా.. ఉంటానని వారికి చెప్పా. చంద్రబాబుపై వేసిన కేసులపై న్యాయ పోరాటం చేస్తా. వైకాపా ప్రభుత్వం తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు అయినా వెనకాడను. తప్పులు ఎవరు చేశారు అనేది న్యాయస్థానాలు తేలుస్తాయి. నేను లేకపోయినా మంగళగిరి అభివృద్ధి ఆగదు. నాకు జగన్ టికెట్ ఇవ్వలేదని నేను పార్టీని వీడలేదు. పొమ్మన లేక పొగపెట్టారు. నాకు, చిరంజీవికి, జగన్‌కు మధ్య ఏమి జరిగిందనేది మా అందరికీ తెలుసు" అని ఆళ్ల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.

# మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

## గుడివాడ, మచిలీపట్నం మున్సిపాలిటీల్లో అమృత్ పనులు వేగవంతం చేయాలి: ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని గుడివాడ, మచిలీపట్నం మున్సిపాలిటీల్లో అమృత్ 2.0 కింద విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.113.92 కోట్ల వినియోగంపై ఎంపీ వల్లభనేని బాలశౌరి శని వారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అమృత్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ఇప్పటికే అమృత్ నిధులు కింద గుడివాడ పట్టణానికి సీవేజ్ పనుల కోసం రూ.61.31కోట్లు, నీటి సరఫరా, పార్కుల అభివృద్ధికి రూ.9.85కోట్లు మంజూరయ్యాయి, అదేవిధంగా మచిలీపట్నం మున్సిపాలిటీకి సంబం ధించి మొత్తం 42.76 కోట్లు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీ బాలశౌరి ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయి, వాటి పురోగతి గురించి అధికారులను ఆరా



తీశారు. కొన్ని పనులకు డీపీఆర్‌లు తయారు చేస్తున్నామని, టెక్నికల్ అనుమతుల కోసం ఇంజినీరింగ్ విభాగం అధికారులకు పంపినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లను పిలిచి, సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభిస్తామని అధికారులు వివరించారు. అనంతరం బందరు రోడ్డు నుంచి ఏపీ టిడ్కో హౌసింగ్ రోడ్డును 60 అడుగుల నుంచి 100 అడుగులకు విస్తరించాలని ఎంపీ అధికారులకు సూచించారు.

**టిడ్కో ఇళ్లు రాని వారికి న్యాయం చేయాలి**

టిడ్కో ఇళ్ల కోసం 2017,18 సంవత్సరాలలో అనేక మంది ప్రజలు రూ.25వేలు, 50వేలు, లక్ష వరకు మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని మచిలీపట్నం, గుడివాడ మున్సిపాలిటీలు, ఉయ్యూరు పట్టణంలోని పేద, మధ్య తరగతి ప్రజలు ఇళ్ల మంజూరు నిమిత్తం సొమ్ము చెల్లించారని అలాంటి లబ్దిదారులకు వారి అర్హతలను తెలుసుకుని వారికి ఇళ్లు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి సూచించారు. ఒకవేళ నగదు చెల్లించిన వారికి ఇళ్ళు వచ్చే అవకాశం లేకపోతే వారు ఎందుకు అనర్హులో తెలిపి వారు చెల్లించిన నగదును వెనక్కి ఇచ్చేయాలని ఎంపీ తెలిపారు. ఈ విషయంపై టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్‌తో ఎంపీ బాలశౌరి ఫోన్‌లో మాట్లాడారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఈ శ్రీనివాసులు, టిడ్కో పీవో చిన్నోడు, ఈఈ భూషనం, ఎంఈ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## పుష్పగుచ్ఛాలు, శాలువాలు వద్దు

**నోట్ పుస్తకాలు, పెన్నులు తీసుకురండి**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, ఉద్యోగులు, ఆత్మీయులు, సన్నిహితులు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలకు బదులు నోట్ పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నోట్ పుస్తకాలు, పెన్నులు వంటి చిరుకానుకలు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని, పుష్పాలు, పండ్లు ఒక్క రోజుతోనే నిరుపయోగమవుతాయని, ఒక పుస్తకం పేద విద్యార్థుల జీవితంలో విద్యా వెలుగులు నింపుతుందని, అలాంటి గొప్ప కార్యక్రమంలో మీరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. మీరిచ్చే పెన్నులు, పుస్తకాలు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుందని, వారి కృతజ్ఞతలు, ఆశీస్సులు మీపై ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు.

## టీడీపీనేత రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ కేశినేని శ్రీనివాస్



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ పెద్ద కుమారుడు పరిశపోగు రాజశేఖర్ పార్థివ దేహానికి శనివారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యం పి నాని మాట్లాడుతూ నాకు అత్యంత ఆత్మీయుడైన దళితురత్న పరిశపోగు రాజేష్ తన కుమారుడిని కోల్పోవడం నన్ను దిగ్భ్రాంతికి గురి చేసిందని, పరిశపోగు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఎంఎస్ బేగ్,మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ,రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీను, నిమ్మగడ్డ ప్రసాద్,కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, సీనియర్ నాయకురాలు దేవమణి, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ,రాష్ట్ర మైనార్టీ సెల్లు ఉపాధ్యక్షులు షేక్ అమానుల్లా, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆలూరి రాజేష్, రాష్ట్ర టి ఎన్ టీయూఎస్ నాయకులు రెంటపల్లి శ్యామ్, ఎర్ర రామారావు, వెంకన్న, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు తరులు పాల్గొన్నారు.

## లెవెల్ బ్రిడ్జ్ మరమత్తు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నందిగామ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణ శివారు చందాపురం రహదారిపై గల కాజ్ వేలో (లెవెల్ బ్రిడ్జ్) మరమత్తు పనులకు శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మితమైన చందాపురం రహదారిపై గల లో లెవెల్ బ్రిడ్జి కాలానుగుణంగా, వరదల కారణంగా బ్రిడ్జి కింద మట్టి కొట్టుకుపోవడంతో పగుళ్లు కలిగి.. బ్రిడ్జి దెబ్బతిని ప్రమాదకర స్థాయిలో ఉండటంతో మరమత్తు పనుల అభివృద్ధి నిమిత్తం జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ సహకారంతో లో లెవెల్ బ్రిడ్జ్ మరమత్తు పనులకు రూ.10.48 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. బ్రిడ్జి మరమత్తుల కారణంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పక్కనే రాకపోకల నిమిత్తం తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసామని చెప్పారు. త్వరలోనే మరమ్మతు పనులు పూర్తిచేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన కలెక్టర్





**విజయవాడ, మేజర్ న్యూస్ :** శనివారం విద్యాధరపురం క్రీడా మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పరిశీలించారు. స్వయంగా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న 45 ఏళ్ల వ్యక్తిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి.. వారిని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీ పడేలా తీర్చిదిద్దాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. క్రీడలను తమ జీవనశైలిలో భాగంగా చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ యువతకు సూచించారు.





## చేనేత పేద కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ ఆర్థిక సాయం



**పెడన, మేజర్ న్యూస్ :** కప్పల దొడ్డి గ్రామానికి చెందిన ఉక్కెం.వీరయ్య, భ్రమరాంబ దంపతులు చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ జీవిస్తున్నారు ఇటీవల భ్రమరాంబకు చక్కెర వ్యాధి సోకి కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కుటుంబం గడవని పరిస్థితిలో ఉందని తెలుసుకొని వీరికి మైత్రి ఫౌండేషన్ ద్వారా సుమారు పదివేల రూపాయల సంబంధించిన మందులు నిత్యవసర సరుకులు అందించామని మంత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు వేణు కుమార్ తెలిపారు.ఈ మేరకు తమ సభ్యులతో కలిసి వీరయ్య కుటుంబానికి శనివారం నిత్యవసర సరుకులు మందులు అందించారు. ఈ సందర్భంగా వేణు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉపయోగించుకుంటూ రెక్క ఆడితే గాని డొక్కాడని చేనేత కార్మిక కుటుంబానికి తమ ఫౌండేషన్ ద్వారా సహాయం చేశామని తెలిపారు. మీ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతుందని పూట గడవని పరిస్థితి ఏర్పడుతుందని వాట్సాప్ మాధ్యమాల ద్వారా తెలుసుకుని ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కప్పలదొడ్డి గ్రామ సర్పంచ్ మాధవి నాగరాజు,కలనేత కార్మిక సంఘం అధ్యక్షుడు లోకనాథం,పేరిశెట్టి నాగ రవి, మైత్రి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**పెడన,మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి.హెచ్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కమిటీ అంగన్వాడీలు పట్టణ ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి జోగి రమేష్ కార్యాలయం ముట్టడించడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు భారీ గేట్లు ఏర్పాటు చేయటంతో కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఏదైనా రాజకీయ నాయకుడు ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేస్తే తర్వాత అతనికి నెలకు 25 వేల రూపాయలు పెన్షన్ గా ఇస్తున్నారని దురదృష్టవశాత్తు చనిపోతే అతని భార్యకి కూడా 25 వేలు ఇస్తున్నారని కానీ అంగన్వాడీలు రిటైర్ అయితే రూపాయి కూడా రాదని ఇకనుంచి అయినా అంగన్వాడి రిటైర్మెంట్ అయిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు, చివర సారిగా పనిచేసిన వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత 19 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు ఉద్యమం చేపడితే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు.ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం రూ.1000లు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అడుగుతున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు చూస్తుంటే అంగన్వాడీలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఉన్నారని తెలిపారు.ఈ అంగన్వాడీలంటే ప్రభుత్వానికి కనికరం లేదని ఇలాగే వ్యవహరిస్తే సరైన గుణపాఠం చెబుతామని చెప్పారు. న్యాయబద్ధమైన అంగన్వాడీల 11 డిమాండ్లలో కేవలం మూడు మాత్రమే పరిష్కరించి వాటికి జీవో విడుదల చేశారని మిగిలిన హామీలను పెండింగ్లో పెట్టారని స్పష్టం చేశారు. అంగన్వాడి కార్యకర్తలకు గ్రాడ్యువిటీ ఇవ్వాలని దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గ్రాడ్ డ్యూటీ కి అంగన్వాడీలు అర్హులు అని తీర్పు ఇస్తే అది రాష్ట్రంలో అన్ని రాష్ట్రాలకు చెందదా అని ప్రశ్నించారు. కేవలం ఈ గ్రాడ్యువిటీ గుజరాత్, కర్ణాటక, రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నారని ఆంధ్రప్రదేశ్లో ఎందుకు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ఎనిమిది ప్రాజెక్టుల అంగన్వాడీలకు గాను కేవలం మూడు ప్రాజెక్టుల అంగన్వాడీలు వస్తేనే ఎలా ఉందని ఎనిమిది ప్రాజెక్టుల అంగన్వాడీ కార్యకర్తలు వస్తే ధర్నాలు ఏ విధంగా ఉంటాయో ప్రభుత్వం ఆలోచించుకోవాలని హెచ్చరించారు. తక్షణమే మంత్రి జోగి రమేష్ తమ సమస్యలను విని పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఇక్కడ నుండి వెళ్ళేది లేదని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం నాయకురాలు పి.ధనశ్రీ,అంగన్వాడి జిల్లా నాయకురాలు రమాదేవి,సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, జయరావు, పంచల నరసింహారావు, వాసా గంగాధరరావు, ఏ. రజిని రాణి, నాంచారమ్మ, విశాలాక్షి, గీత, గోపీ లక్ష్మి, పద్మావతి,సుజాత,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రోడ్లు బాగు చేసేది ఎప్పుడు.? : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రోడ్లు బాగు చేయాలని "అడుగుదాం ఆంధ్ర అంటూ" గడచిన రెండేళ్లుగా తెలుగుదేశం పార్టీ తెలుగుయువత వివిధ రూపాల పోరాట ఫలితం గానే నరకప్రాయంగా పేరొందిన గుంటూరు నగరంలోని పలకలూరు రోడ్డుకు మోక్షము కలిగిందని కాని మూడు నెలలుగా సగం రోడ్డు వేసి వదిలేశారని డివైడర్ పేరుతో పనులు నత్తనడకన సాగించకుండా త్వరితగ తిన పూర్తి చెయ్యాలని లేకుంటే మరలా ఉద్యమబాట పడతామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ శనివారం.అన్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అంటున్న ముఖ్యమం త్రిని ప్రజలంతా రాష్ట్రంలో నరకప్రా యంగా మారిన రోడ్లను బాగు చెయ్యా లని అడుగుదాం ఆంధ్ర అంటున్నరని 2023 రివ్యూలో భాగంగా పార్టీ ఆదేశించిన కార్యక్రమాల తో పాటు ప్రజా సమస్యలలైనా అనేక రూపాల్లో ఉద్యమాలు చేశామని సగానికి పైగా ఫలితాలు సాధించామని సమస్య మీది స్పందన మాది పేరుతో ప్రారంభించిన కార్యక్రమంలో ప్రజల ఇబ్బందులు భాగంగా నిత్యం ప్రజలకు నరకప్రాయంగా మారిన హైదరాబాద్ కర్నూల్ వెళ్లే వారికీ షార్ట్ కట్ అయిన పలకలూరు రోడ్డులో విద్యార్థులు ప్రజలు ప్రమాదాలకు గురి అవ్వడం గమనించి టిడిపి పోరాటంలో భాగంగా దుస్థితి పైన పెద్ద ఎత్తున వినూత్న రీతిలో చేసిన పోరాటాలు చేశామని. అందుకు ఫలితంగానే మూడు నెలల క్రితం సగం రోడ్డు వేశారని మిగిలిన సగం రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండటంతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ , తెలుగుయువత నాయకులు శేషాద్రి సాంబశివరావు, శొంఠినేని అనిల్,ఉపేంద్ర, సింగు నాగ మల్లేశ్వరావు ,పొట్లూరి వెంకటేశ్వరావు తథితరులు పాల్గున్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



పొన్నూరు మేజర్ న్యూస్ : బాపూజీ హిందీ విద్యా లయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ ,వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ , వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా శ్రీరామ పురపాలక ఉన్నత పాఠశాల నందు అనగా కాంతారావు స్కూల్ నందు విద్యార్థులకు విదా ర్థినిలకు నోట్ బుక్స్ స్వీట్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది హెడ్మాస్టర్ గారు వీరందరికీ మా స్కూల్ నందు ఈ సంవత్సరం మంచి కార్య క్రమములు నిర్వహించినందుకు అభినందనలు తెలియపరిచినారు. వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు కనుక వీరందరికీ బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ స్కూలు హెడ్మాస్టర్ మరియు టీచర్స్‌కు వాసవి క్లబ్ సభ్యులకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియపరిచారు. బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రాబోయే కాలంలో చక్కగా చదువుకోవ డమే కాకుండా ఆటపాటల్లో కూడా ప్రావీణ్యం సంపాదిం చాలని తెలుగు సబ్జెక్టుతోపాటు హిందీ కూడా మాట్లాడటం నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడిని పరామర్శించిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని సంపత్ నగర్ కు చెందిన కార్తికేయ అనే చిన్నారి శనివారం ట్యూషన్ కు వెళుతున్న సందర్భంలో వీధి కుక్కలు దాడి చేసి గాయప రిచాయి. ఆ చిన్నారికి, స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే ప్రథమ చికిత్స చేయించారు ,సమాచారం తెలుసుకున్న గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు బాలుని నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను బాలుడిని పరామర్శించి,వైద్యం చేసిన డాక్టర్ తో . మాట్లాడారు. అనంతరం మున్సిపల్ అధికారులతో మాట్లాడి దాడికి కారణమైన వీధి కుక్కలను పట్టుకొని అనిమల్ బర్త్ కంట్రోల్ నిర్వహించి ,యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ఇవ్వాలని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి 20వ డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యామ్ శేఖర్,ఖాజా మొహిద్దీన్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# దివ్యాంగులను తక్కువ అంచనా వేయరాదు : డైరెక్టర్ తులసి ధర్మచరణ్




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దివ్యాంగులను తక్కువ అంచనా వేయరాదని, దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దర్మచరణ్ తెలిపారు. శనివారం స్థానిక గుంటూరు స్వర్ణ భారతి నగర్ లోని దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణా సంస్థ 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ అన్నీ ఉన్నవారికంటే దివ్యాంగులు ఏ మాత్రం తీసిపోరని, దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని అన్నారు. దివ్యాంగులకు కూడా ఇతరుల వలే సమానావాకాశాలు కల్పించాలని. ముఖ్యంగా మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతిక రంగాల్లో వారికి అవకాశాలు ఉండాలని , ఇలా చేయడం ద్వారా సమసమాజంలో గుణాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిన వారిమవుతామన్నారు. దాక్షిణ్యా సంస్థ ద్వారా ఎంతో మంది వికలాంగులకు విశిష్ఠ సేవలందిస్తున్న టీవీరావు ఎంతో మానవత్వం కలిగిన వారని కొనియాడారు. దాక్షిణ్య సంస్థ ఫౌండర్ డా.టీవీ రావు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా దివ్యాంగులకు అన్ని సదుపాయాలు సమకుర్చేందుకే ఈ దాక్షిణ్యా సంస్థను ప్రారంభించడం జరిగిందని, ఈ శుభదినాన గుంటూరు రూరల్ మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ ను, శ్రీ శారదా నికేతన్ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 15 బెంచీలను అందచేయడం జరిగిందని టీవీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబి ఐఏఎస్, సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ విల్సన్, జనవిజ్ఞాన వేదిక చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, కార్పోరేటర్ స్మిత పద్మజ , అడకా శ్రీనివాసరావు, వికాస్ ఇన్ స్టూట్ డైరెక్టర్ శ్రీ శంకర రావు, శ్రీ మల్లేశ్వర రెడ్డి, దాక్షిణ్య జనరల్ సెక్రటరీ రాము, డైరెక్టర్ పల్లవి, ప్రిన్సిపాల్ బి అరున శ్రీ, బాషి , అశోక్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విభాగం క్యాలెండర్ను ఆవిష్కరించిన జెసి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా మహిళా విభాగం క్యాలెండర్ -2024 ను జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శనివారం . సదరు క్యాలెండర్లో ఉద్యోగులకు సాధారణ సెలవులు, ఐచ్ఛిక సెలవులు పొందుపరిచారు ఇది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, సహాధ్యక్షురాలుగా హేమలత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.రమణ జి కోశాధికారి శేషుకుమారి ఉపాధ్యక్షులు సంధ్యారాణి సజని, నాగమల్లేశ్వరి, లలితకుమారి, సామ్రాజ్యం, సంయుక్త కార్యదర్శి రమణి ఉషా, నీలిమా, లీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అంతర్గత డ్రైవ్ ల పూడిక తీయాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని అంతర్గత డ్రైన్లలో పూడికతీత పనులను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో పూర్తి స్థాయిలో చేపట్టాలని రేట్ పెయర్స్ అసోసియేషన్ సభ్యులు నగరపాలక సంస్థ అధికారులను కోరారు. శనివారం కమిటి సభ్యులు నాజ్ సెంటర్ ఎల్ఎల్ఆర్ లో ఈ.ఈ. కోటేశ్వరరావు, ఎస్.ఎస్. ఆయుబ్ ఖాన్, శానిటరీ ఇన్స్పెక్టర్ హిదయతుల్లా లతో డ్రైన్లలో పూడికతీత, త్రాగునీటి సరఫరా పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ప్రధాన డ్రైన్లలో పూడిక ఈ ఏడాది బాగా తీశారని, అలాగే అంతర్గత డ్రైన్లలో పూడిక కూడా సక్రమంగా తొలగించాలన్నారు. అంతర్గత డ్రైన్లలో పూడిక తీత పనులను సమగ్రంగా చేపట్టకపోతే మురుగు నిలిచి దోమలు పెరిగి ప్రజారోగ్యానికి భంగం కల్గుతుందని పెర్కొన్నారు. త్రాగునీటి సరఫరాలో క్లోరిన్ ను తగు మోతాదులో కలపాలన్నారు. అనంతరం నాలా యంత్రాలను, రిజర్వాయర్ లో క్లోరిన్ సాంపిల్ పరిశీలించారు. సమావేశంలో కమిటి సభ్యులు పరంధామయ్య, నారాయణ రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# నేడు ఒక్కరోజే వడ్డీ లేకుండా పన్ను చెల్లింపుకు గడువు



గుంటూరు, మేజర్ న్యూస్ : పన్ను చెల్లించడానికి ఒక్కరోజు మాత్రమె గడువు వడ్డీ లేకుండా ప్రస్తుత అర్ధ సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లించే అవకాశం ఒక్క రోజు మాత్రమే జనవరి 1 నుండి పన్ను బకాయి పై వడ్డీ జమ అవుతుందని నగర కమీషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, 2023-24 రెండో అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా పన్ను చెల్లింపుకి ఈ నెలాఖరు వరకే గడువు ఉందని, వచ్చే నెల జనవరి 1 నుండి పన్ను బకాయిపై వడ్డీ విధించబడుతుంది అని తెలిపారు. పన్ను చెల్లింపునకు వీలుగా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటు అద నంగా నగరంలోని భారత్ పేట 140 సచివాలయం, వసంతరాయపురం 148 సచివాలయం, పెద్ద పలకలూరు రోడ్ లోని 106 సచివాలయాల్లో కూడా ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. డిశంబర్ 31 ఆదివారం చివరి రోజు కనుక సెలవు రోజు అయినప్పటికీ క్యాష్ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# మున్సిపల్ కార్మికుల అర్ధ నగ్న నిరసన



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం మున్సిపల్ కార్మికులు శనివారం 5వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష శిబిరంలో పురుషులు అర్ధనగ్న నిరసన చేపట్టి తమ హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆపమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు. సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు భూషమ్మ, మంగమ్మ, నాయకుడు నిమ్మకూరు రమేష్ బాబు పాల్గొన్నారు.

## రూ.50 వేల ఆస్తి నష్టం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఫైర్ స్టేషన్ పరిధిలోని కోడూరు మండలం నక్క వానిదారి గ్రామంలో అ ప్పికట్ల నారాయణరావుకు చెందిన 60 సెంట్లులోని వరి కుప్ప దగ్ధం కాగా, 50 వేల రూపాలయ ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ స్టేషన్ అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం పంట పోలంలో ఉన్న వరి కుప్ప దగ్ధం అయినట్లు సమాచారం రాగా, హుటా హుటినా సంఘటన స్థలానికి చేరుకోగా మండలను అదుపు చేసినట్లు అప్పటికే వరి కుప్ప 80 శాతం పైగా దగ్ధం అయ్యిందని తెలిపారు. రైతు నారాయణరావు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా పంట పోలంలోని వరి కుప్ప గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేస్తున్నారని అన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో విద్యార్థులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాలను జాతీయ స్థాయి పోటీలకు అందించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టగా గత 5 రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పలు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని వేకనూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్రీడా పోటీలలో విద్యార్థులు కో-కో పోటీలలో పాల్గొన్నారు.

## రేపు గోదాదేవి అమ్మవారికి సారె సమర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గీతామందిరంలో వేంచేసి ఉన్న గోదాదేవి అమ్మవారికి సోమవారం సారె సమర్పించనున్నట్లు మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరి బాబు శనివారం తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 16 వ రోజు అయిన సోమవారం భక్త బృందం ఆధ్వర్యంలో గోదాదేవి అమ్మవారికి ఉదయం 10 గంటలకు సారె సమర్పణ జరుగుతుందని కావున భక్త కోటి ప్రజలు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

## పల్లెల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు
### ఎమ్మెల్యే జగన్మోహనరావు



**చందర్లపాడు, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ పరిధిలోని పాటెంపాడులో రూ.12 లక్షల అంచనా వ్యయంతో జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ పైప్ లైన్ ల ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పల్లెలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు సగటున 55 లీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి.. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు. తాగునీటి సమస్య నివారణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. నీటి విషయంలో గత ప్రభుత్వాలు చేసిన దానికన్నా మెరుగ్గా ముఖ్యమంత్రి వైయస్ జగన్ పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కలిగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న తాగునీటి ఇబ్బందులు అన్నిఇన్ని కావని.. రెండు, మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి తాగునీటిని తెచ్చుకున్న ఘటలను కూడా చూసామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరించాయి తప్ప కనీసం స్పందించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేరకలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం







### యావత్ భారత దేశం చూపు ఆంధ్ర రాష్ట్రం వైపు
### గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనను సాకారం చేసిన సీఎం జగన్ నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు

**కంచికచర్ల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఉదయం శాసనసభ్యులు మండలంలోని పేరకలపాడు గ్రామంలో నిర్వహించారు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి అని గత పాలకుల మాదిరిగా మాటల్లో చెప్పకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతల్లో చూపుతున్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందజేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యపాలనను ముఖ్యమంత్రి వైయస్ జగన్ సాకారం చేస్తున్నారన్నారు. సంక్షేమ పాలనతో యావత్తు భారత దేశం మన రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ పరిపాలన తీరును సంక్షేమ పాలనను దేశంలోనే ఇతర రాష్ట్రాల్లో కూడా ఆయా ముఖ్యమంత్రులు అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష అనే కార్యక్రమాలను కూడా ప్రారంభించారన్నారు.

ప్రజల్లో జగన్ కు వస్తున్న ఆదరణను చూసి చంద్ర బాబు నాయుడు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వైయస్ జగన్ పై తప్పుడు ప్రచారాలతో బురదచల్లేందుకు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి ఆశీర్వదించాలని గ్రామ ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించండి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శనివారం గన్నవరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ చాహార్ కలిసి ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా పెద్ద ఎత్తున నష్టపోతుందని దళారి చేతిలో మోసపోతున్నారని పంటకు గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీ ఎత్తివేసిందని, ఆక్వా రైతులకు వెంటనే సబ్సిడీ కరెంటు ఇవ్వాలని ఆక్వా రైతులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి క్వాలిటీ నేతలు మందులు చాప సీడు రొయ్యలసీడు అందించాలన్నారు. రైతు పంటకు మంచి ధర వచ్చే విధంగాచూడాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోవట్లేదు అని కేంద్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంత వెంకట గజేంద్రరావు, రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, బోర్ర సాంబశివరావు సైకం రాజశేఖర్ అనంత నగేష్ తదితరులు ఉన్నారు.

## పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న న్యాయవాది సోడిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ న్యాయవాది బిజెపి నాయకులు సోడిశెట్టి బాలాజీ పట్టణంలోని శ్రీ పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. 11 రోజులపాటు జరుగునున్న అమ్మవారి సంబరాలు శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి బాలాజీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతించి శాలువాతో సత్కరించారు. అలాగే అమ్మవారి తీర్థప్రసాదాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శస్త్ర చికిత్సకు చేయూతనిచ్చిన జనసేన ఇన్చార్జి బండి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ముంజులూరు గ్రామ నివాసి బసవ పాండురంగ ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్ర చికిత్స చేయవలసిన పరిస్థితి ఏర్పడింది విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ వైద్యుల సూచనల మేరకు కాలుకు శస్త్ర చికిత్స చేయించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ పాండురంగ కోలుకునే వరకు కుటుంబాన్ని ఆదుకుంటామని బాధితునికి భరోసా ఇస్తూ పదివేల రూపాయలు నగదును అందజేశామని రామకృష్ణ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ రాజకీయాల్లో సేవే మార్గంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పనిచేస్తున్నారని ఇప్పటివరకు 500 కు పైగా గడచిన ఈ ఐదేళ్లలో సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, యూత్అధ్యక్షులు కూనపురెడ్డిప్రసాద్, డివిజన్ ఇన్చార్జులు, జనసేన పార్టీ నాయకులు కర్రి మహేశ్, శాయన శివ, కొక్కు లక్ష్మణ్, ఈవనమణిబాబు, బీరం సుదర్శన్, గణేశ్, రాం జ్యోతి, సాయి గణేష్, హర్ష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంఘీభావం



**నందిగామ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణంలో ఆర్.డి.ఓ కార్యాలయం దగ్గర అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న పోరాటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, మాట్లాడుతూ గత 19రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలనీ ఆందోళన చేస్తుంటూ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ ను సమస్యలు పరిష్కరించడంలో వారికి మొండి చెయ్యి చూపారని విమర్శించారు. అంగన్వాడీ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యంగా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 3లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, ఎస్ఎఫ్ఐ నాయకులు త్రివేణి, నాయకులు సంఘీభావం తెలిపారు.

# పాత్రికేయులు ఎం ఏ ఖాజ మాతృమూర్తి గుండెపోటుతో మృతి





**నందిగామ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:** పట్టణంలోని నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ ఏం.ఏ. ఖాజా మాతృమూర్తి జమీలూన్ బేగం గుండె పోటుతో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పలువురు ప్రముఖులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు సత్తార్, గఫార్, రెహమాన్, ఇబ్రహీంలను





పరామర్శించారు. వారి స్వగృహం నుండి అంతిమయాత్ర పెద్ద మసీదు వరకు నిర్వహించి, అనంతరం జనజ నమాజ్ నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయ సంఘాల నాయకులు, పాత్రికేయులు, ముస్లిం సంఘాల నాయకులు, ముస్లిం మత పెద్దలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ భృతి 3 వేలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మహిళలను ఆర్థికంగా మెరుగుపరచడం జరుగుతుందని టిడిపి, జనసేన నేతలు ఇంటింటి ప్రచారంలో పేర్కొన్నారు. శనివారం 1 వ వార్డులో కృష్ణాజిల్లా తెలుగుదేశం, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు లు ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతి నెల నిరుద్యోగ భృతి 3 వేలు, రైతు కుటుంబానికి 20 వేలు, ఆడబిడ్డ నిధి క్రింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒకొక్కరికి 15 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళలను ఆర్థికంగా మెరుగుపరచడానికి దీపం పథకం క్రింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయనున్నట్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, జిల్లా టిడిపి ఎస్.సి సెల్ నాయకులు ఆదినారాయణ, మాజీ ఎం.పి. పి బండె కనకదుర్గ, కర్రా సుధాకర్, యాసం లంకమ్మ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మండలి రాంమోహన్‌రావు, దాసినేని శ్రీను, యలవర్తి చిన్న, ఆది, విశ్వనాధుని మురళి, బచ్చు శ్రీను, నంబూరి వెంకటేశ్వరరావు, తోట సాయి, తండు గంగాధర్ లతో పాటు పలువురు టిడిపి, జనసేన నేతలు ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు.

## పెదపట్నంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ?



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పెదపట్నం లో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి, మండల సర్పంచ్, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. మచిలీపట్నం మండలం పోతేపల్లి లో జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి, మండల కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్, ఇంచార్జి, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## తొండపు రాధా కృష్ణమూర్తి 9వ వర్ధంతి సందర్భంగా ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ



వత్సవాయి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో లింగాల గ్రామములో గత నెల జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన విషయం విధితమే. కళ్ళజోళ్ళు అవసరమైన వారికి రేపు శనివారం లింగాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చిల్లకల్లు సమితి మాజీ అధ్యక్షులు తొండపు రాధాకృష్ణమూర్తి 9వ వర్ధంతి సందర్భంగా ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు తొండపు దశరధ జనార్ధన్ పాల్గొంటారని గ్రామ పార్టీ అధిష్టానం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి వచ్చిన ఉచిత కళ్ళజోళ్ళు 265 మందికి ఆయన ద్వారా పంపిణీ జరుగుతుందని జయప్రద పౌండేషన్ వారు చెప్పడం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు, రాధాకృష్ణమూర్తి వీరాభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రామ తెలుగుదేశం పార్టీ తెలియజేశారు.

## బెల్టు షాపులపై నందివాడ ఎస్సై శిరీష మెరుపు దాడులు



**నందివాడ,మేజర్ న్యూస్:** నందివాడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శనివారం బెల్టుషాపులపై నందివాడ ఎస్సై పి. శిరీష తన సిబ్బందితో దాడులు చేశారు ఈ దాడుల్లో తుమ్మలపల్లి గ్రామంలో 20 కోటర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగింది.వారి మీద చట్టమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై పి. శిరీష తెలిపారు.నందివాడ మండలంలో ఎక్కడైన బెల్ట్ షాపులు నిర్వహించిన మా దృష్టికి తీసుకురావాలి అని మండల ప్రజలను ఆమె కోరారు.కోడిపందాలు పేకాట, మొదలైన అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించిన ఉపేక్షించేది లేదు అని ఎస్ఐ పి.శిరీష తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పేద కుటుంబం



**గుడివాడ, మేజర్ న్యూస్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడ్మన్ పేటలో ఒక పూరిల్లు శనివారం అగ్నికి ఆహుతైంది. ఫైర్ సిబ్బంది వివరాల ప్రకారం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే డి.జానకి కుటుంబం ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు అంటుకున్నాయి. గమనించే సరికి మంటలు ఇల్లంతా వ్యాపించాయని, కనీసం సామానులను కూడా బయటకు తెలేక పోయామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, దాతలు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## చేనేత పేద కుటుంబానికి సాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం, కప్పల దొడ్డి గ్రామానికి చెందిన ఉక్కెం వీరయ్య(60), భ్రమరాంబ (54) దంపతులు చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరివి రెక్కాడితే గాని డొక్కాడని కడు పేద జీవితాలు. ఇంతలో భ్రమరాంబ "చక్కెర వ్యాధి" న పడి గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులతో దాదాపు రెండు సంవత్సరాలుగా విజయవాడలో ట్రీట్మెంట్ తీసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఏ ఆసరా లేని వీరు స్థానిక దాతల సహకారంతో నెలవారి మందులు కొనుక్కుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. సామాజిక మాధ్యమాలలో మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి వారికి తెలిసిన గ్రామ సర్పంచ్, నాగ రవి ద్వారా ఫౌండేషన్ను సంప్రదించి ఏదైనా సాయం చేయమని అడిగారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ వారు దాదాపు పదివేల రూపాయలు విలువచేసే రెండు నెలలకు సరిపడా మందులు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను శనివారం అందజేశారు. గ్రామ సర్పంచి లోకనాథ రావు, నాగరవి మాట్లాడుతూ బందరు పరిసర ప్రాంతాలలో మైత్రి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కప్పల దొడ్డి గ్రామస్తులతో పాటు మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుకుమార్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని కృష్ణ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకును సందర్శించారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం విశ్వవిద్యాలయంలో జరగనుందన్నారు. ఇందుకోసం అవసరమైన ఓట్ల లెక్కింపు హాళ్లను, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి ఎంపిక చేశారు. అక్కడక్కడా సీలింగ్ తదితర మరమతులు వెంటనే చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది, రాజకీయ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు రాకపోకలకు వీలుగా కౌంటింగ్ హాలు విశాలంగా ఉండాలని సూచించారు. ఓట్లు లెక్కింపు కోసం వచ్చే వారి వాహనాలను నిలిపేందు కోసం అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జి జ్ఞానమణి, డిఆర్ఓ పెద్దిరోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, డిపిఓ నాగేశ్వర్ నాయక్ ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్, మండల సర్వేయర్ రాజబాబు, వీఆర్వోలు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం



**గుడివాడ, మేజర్ న్యూస్:** విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి వారి భవిష్యత్ నిర్మాణానికి కృషిచేయడం అభినందనీయమని మాజీ ఐఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్మాకరరావు పేర్కొన్నారు. బండి గోవర్ధనరావు తన తండ్రి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 10 విద్యార్థులు 250 మందికి ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు. జై భీమ్ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్జీఓ హోమ్ లో ఈ స్టడీ మెటీరియల్ బస్మాకరారావు పట్టణంలోని మున్సిపల్, ఎయిడెడ్ పాటశాలల్లోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## జనవరి1 నుంచి రూ. 3వేలు వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : జనవరి 1వ తేదీ నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3వేలు నగదు పంపిణీ కార్యక్రమాన్ని సజ్జ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ శనివారం మీడియాకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ కానుక అందజేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలనికోరారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం





పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమ్మె శనివారం ఐదవ రోజు ఉధృతంగా మారింది. వ్యర్థాలను తరలిస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆందోళనకారులతో మాట్లాడి సర్ది చెప్పారు. హక్కులను సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామని నినాదాలు చేశారు. సిఐటియు మండల నాయకుడు నిమ్మకూరు రమేష్ బాబు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## 19వ రోజు కు చేరిన అంగన్వాడి నిరసన దీక్షలు



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : న్యాయమైన తమ హక్కులను నెరవేర్చాలని పొన్నూరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పొన్నూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం 19వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న అంగన్వాడి లు జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రం కన్నా వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. సిఐటియు నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు, మండల అంగన్వాడి లు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు 26వ డివిజన్ చౌడవరం సి ఆర్ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణదేవి బ్రహ్మ రెడ్డి, కీర్తిపాటి జయరాజు (బుడ్డ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, పత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ బలసాని కిరణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి నుంచి కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, వైకాపా నాయకులు బాల అంజిరెడ్డి, పిల్లి మేరీ, ఏటుకూరు విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో కుక్కల్ని అరికట్టలేని స్థితిలో అధికారులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సాక్ష్యాత్తూ నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఇంటికి కూతవేటు దూరంలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ పిల్లల్ని, పాదచారుల్ని వెంటపడి తీవ్రంగా గాయపరుస్తుంటే నగరంలో కుక్కల బెడద ఎంతటి ప్రమాదకరమైన స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ ధ్వజమెత్తారు. కుక్కల బెడదపై నగరపాలక సంస్థ అధికారులకు , పాలకులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా దున్నపోతుపై వానపడ్డ చందాన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరిపాలన చేతకాకపోతే నగర మేయర్ , కమీషనర్ తక్షణమే తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం సంపత్ నగర్ లో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ కార్తికేయను బోనబోయిన శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు తిరగాడుతూ ప్రజలను గాయపరుస్తుంటే పాలకులకు , అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేకపోవటం సిగ్గుచేట న్నారు. ప్రజలు ఇళ్ళల్లోంచి బయటికి రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని బోనబోయిన అన్నారు. నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ పిల్లల్ని స్కూల్ కి పంపాలంటే భయంగా ఉందని , పెద్దలు పనులు మానుకొని పిల్లలని కనిపెట్టుకొని ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంటి నుంచి బయటికి పోవాలి అంటే ఒక కర్రను వెంటబెట్టుకొని పోవాల్సి వస్తుందన్నారు. నగర మేయర్ , కమీషనర్ , కార్పొరేటర్లు కుక్కల్ని తమ ఇళ్లల్లో కట్టేసుకోవాలన్నారు. చివరికి కుక్కల్ని కూడా అరికట్టలేని హీనస్థితిలో నగరపాలక సంస్థ ఉండటం హేయమన్నారు. ఇప్పటికైనా కుక్కల బెడదపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని , లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని నేరేళ్ళ సురేష్ , బోనబోయిన హెచ్చరించారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు కొలసాని బాలకృష్ణ , సయ్యద్ షర్ఫుద్దీన్ , సొంం రమేష్ , గడ్డం రోశయ్య , కోలా అంజి , బాలు , సురేంద్ర , రవి , కార్తీక్ , సుబ్బారావు , నండూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ విభాగంలో సిస్టర్ ఏ. రోజ్ లిన్ కి డాక్టరేట్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎడ్యుకేషన్ విభాగంలో గుంటూరు నగరంలోని సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న సిస్టర్ ఏ రోజ్ లిన్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ చైర్మన్ అయిన డాక్టర్ జె.ఆర్ ప్రియదర్శిని పర్యవేక్షణలో "కౌమారుల ఆరోగ్య క్షేమాభివృద్ధిలో యోగ మరియు వ్యాయామం ప్రభావం అనే అంశం మీద చేసిన పరిశోధనగాను ఆచార్య%అ%నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకు అవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ తేరేసమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూప రాణి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సిస్టర్ ఏ. రోజ్ లిన్ కి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రానికి టీడీపీ, జనసేన పాలన అనివార్యం - రవీంద్ర, గాదె ,బోనబోయిన శ్రీనివాస్ యాదవ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చంద్రబాబు పాలన అనివార్యం రాష్ట్రానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాలన అనివార్య మని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీం ద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం 42వ డివిజన్ లో జేకేసీ కాలేజీ రోడ్డులోని వడ్డెర గూడెం లో డివిజన్ అధ్యక్షులు లంకా ఉదయ్, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్, జనసేన డివిజన్ అధ్యక్షులు వెంకన్న బాబు నేతృత్వంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా నేతలు ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. నాలుగున్నరేళ్ళుగా కక్ష సాధింపులే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. టీడీపీతోనే సంక్షేమ ఫలాలు టీడీపీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఇంటింటికీ వెళ్లి టీడీ పీ పాలనలో అభివృద్ధిని వివరించడంతో పాటు, వైసీపీ పాల నలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పాకలపాటి శ్రీకాంత్ ,కిరణ్ రెడ్డి, నున్న సురేష్ , ప్రసాద్, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలు కాదు నవ మోసాలు - మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 6 వ డివిజన్ కాకుమానువారి విధి, మరియు మెడికల్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఇంటిటికీ తిరుగుతు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ మాయ మాటలతో అలిమి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిగా వెనకబడ్డాడని రాష్ట్ర లో పేదవాడికి సరైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలమైందని అమ్మ ఒడి అని చెప్పి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తానని చెప్పి ఇప్పుడు ఒకరికే ఇస్తూ అందులోనూ కోతలు విధించదాని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు అని రూపాయికి సెంటు భూమి ఇస్తానని నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక ఇంటిని కూడా నిర్మించలేకపోయాడని, చేయూత, విదేశీ విద్య, ఆరోగ్యశ్రీ, మద్యపాన నిషేధం, వంటి సంక్షేమ పథకాలను అటకెక్కిచ్చాడని గత ప్రభుత్వంలో ఎస్సీ బీసీ మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో జగన్ రెడ్డి వచ్చాక అభివృద్ధి కరువైపోయిందని అయిపోయిందని కచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి రాష్ట్రాన్ని కాపాడుకుంటామని ప్రజలు తెలియజేస్తున్నరని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, బాజీ మాస్టర్, కొత్తూరు వెంకట్, గంటా కిరణ్ ,కోటేశ్వరరావు, %మీా% సత్యనారాయణ, కొనకళ్ల సత్యం, హుస్సేన్, రాంబాబు,వేదాంతం శ్రీను,వజ్జా లక్ష్మి, ముప్ప శైలజ, రెహమునిస పోతురాజు చంద్రశేఖర్,ఖాసీమ్ వలి,అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్ర హామీల అమలులో ఫెయిలయిన జగన్మోహన్ రెడ్డి



పొన్నూరు మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే 100% హామీలను నెరవేర్చామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, మీరు చెప్పుకున్న విధంగా 100% హామీలు అమలు చేయలేదు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన వాటిల్లో 85% కి పైగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో మీరు నెరవేర్చలేదని అంకెల గారడి తో మాయ మాటలు తో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని వారు విమర్శించారు. వైకాపా నాయకులు ఇచ్చిన హామీల్లో 85% పైగా అమలు కాలేదని చెప్పటానికి నేడు మేము విడుదల చేసిన పుస్తకమే సాక్ష్య మన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర చేస్తూ, మీటింగ్ లు పెట్టి, ప్రతి నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు ,మరియు మేనిఫెస్టోలో పెట్టిన మొత్తం హామీలు 730, అని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అమలు చేసినవి కేవలం 21 మాత్ర మేనని వారు పేర్కొన్నారు. అరకొరగా అమలు చేసినవి 88 , మీరు ఇచ్చిన హామీల్లో ఇంకా అమలు కానివి 621, మీరు 100% అమలు చేసాం అని చెప్పుకుంటూ అంకెల గారడి చేస్తూ.. ప్రజలని మోసం చెయ్యా లని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోర అన్నారు. అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఇంతవరకు దాని ఊసే లేదు .జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని వారు ఆరోపిం చారు. జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. 70% పైగా పూర్తయిన పోలవరాన్ని పూర్తి చేయలేకపోయార న్నారు. పట్టుసీమ నుంచి రైతులకు నీరు అందించలేకపోయారని వారు ఆరోపించారు. మీరు రైతుల పాలిట ద్రోహి అనటంలో ఎటువంటి సం దేహం లేదన్నారు. ఆర్యవైశ్య సత్రా లను నడిపే హక్కులు వారికే ఇస్తామని చెప్పారు వారి సత్రాలని మీరు మీ నాయకులు కొట్టేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు.అర్చకులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టిస్తామన్నారు. కానీ ఇంతవరకు దాని ఊసే లేదన్నారు.మైనార్టీ సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేస్తామన్నారు. వీటిల్లో ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు కాలేద వారు ఆరో పించారు. జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలను ఓట్ల తో గెలవడం కోసం మాత్రమే కానీ వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చడని మాత్రం కాదని అర్థమవుతుంద అన్నారు.అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సి.పి.ఎస్ రద్దు చేస్తామన్నారు. మీరు రద్దు చేయడం ఏమో కానీ వాళ్ళు రోడ్డెక్కితే వాళ్ళ ఉద్యోగాన్నే రద్దు చేస్తామని వారిని బెదిరిస్తున్నారని వారు పేర్కొన్నారు.మనం గెలిచిన వెంటనే ప్రత్యేక హోదా సాధిస్తాం మెడలు వంచి తీసుకొస్తాం అన్నారు. ప్రజలు మీరు చేసేవన్నీ చూస్తూ ఉన్నారని ,వారికి వున్న ఆయుధంతో సరి అయిన సమయంలో తగిన రీతిగా బుద్ధి చెప్తారు, మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు త్వరలోనే ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సొంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, నిడుబ్రోలు పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుదీర్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి , షేక్ బాజీ సాహెబ్, ఎండి గౌస్, అనిశెట్టి వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

# 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కొల్లిపర,మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా ఆదేశాల మేరకు యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్ర నేతృత్వంలో తహసీల్దార్ నాంచారయ్య చేతుల మీదగా శనివారం 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వంకదార సుబ్బారావు, సుబ్బారెడ్డి మనోహర్ రెడ్డి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ చందు శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ బెజ్జం కోటేశ్వరరావు, బొద్దు కిరణ్,వీఆర్వోలు భీమవరపు కలాద రి,షేక్ బాషా,సురేష్ పాల్గొన్నారు.

# ఏ కష్టమొచ్చినా మీకు తోడుగా ఉంటా

## మంగళగిరి సమగ్రాభివృద్ధికి చేయిచేయి కలుపుదాం

## తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్



మంగళగిరి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ కష్టమొచ్చినా అండగా నిలబడతా, మంగళగిరి సమగ్రాభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని యువనేత నారా లోకేష్ తటస్థ ప్రముఖులకు విజ్ఞప్తిచేశారు. వరుసగా 4వరోజైన శనివారం యువనేత లోకేష్ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత డోలాస్ నగర్ కు చెందిన పాస్టర్ కుమ్మరకుంట రవికుమార్ ఇంటికి వెళ్లగా, వారి కుటుంబసభ్యులు యువనేతను సాదరంగా ఆహ్వానించారు. పాస్టర్ రవికుమార్ తాడేపల్లితోపాటు నియోజకవర్గ పరిధిలోని డోలాస్ నగర్, ముగ్గురోడ్డు, అంజిరెడ్డి కాలనీ, నులకపేట, పెదకొండూరు, నిడమర్రు, మంగళగిరి పార్కురోడ్డులోని చర్చిలకు క్రైస్తవ మతపెద్దగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో ఆయా చర్చిల వద్ద మౌలిక సదుపాయాలు లేక ప్రతి ఆదివారం ప్రార్థనల కోసం పెద్దఎత్తున తరలివచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని లోకేష్ దృష్టికి తెచ్చారు. మరికొద్దిరోజుల్లో రాబోయే ప్రజాప్రభుత్వం క్రైస్తవ సోదరులకు అండగా ఉంటుందని, మీ బిడ్డగా నన్ను దీవించాలని కోరారు. అనంతరం లోకేష్ మంగళగిరి పట్టణానికి చెందిన ప్రముఖ ఆడిటర్ ఇసునూరు అనిల్ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన అనిల్ చక్రవర్తి మంగళగిరి రోటరీ క్లబ్ కు మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం మంగళగిరి రోటరీక్లబ్ ట్రైనర్ గా వ్యవహరిస్తూ నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించే ఆడిటర్లను కూడా వైసిపి ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోంది. రాబోయే రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆడిటర్లు తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తామని లోకేష్ చెప్పారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. చివరిగా మంగళగిరి 30వవార్డుకు చెందిన కొలికపూడి రూఫస్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. రూఫస్ గత పాతికేళ్లుగా మంగళగిరిలో శాంతిదూత మినిస్ట్రీస్ పాస్టర్ గా పనిచేస్తూ సామాజికసేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. తమ ఇంటికి వచ్చిన లోకేష్ ను రూఫస్ కుటుంబసభ్యులు ఆప్యాయతతో స్వాగతం పలికారు. మంగళగిరిలో ఓటమిపాలైనప్పటికీ గత నాలుగున్నరేళ్లుగా మీలో ఒకడిగా ఉంటూ సొంత నిధులతో సేవలందిస్తున్నానని, మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సహకారం అందించాల్సిందిగా లోకేష్ కోరారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతముగా జరుపుకొనుటకు కొన్ని మార్గదర్శకాలను సూచించారు. ప్రజలందరూ ఈ మార్గదర్శకాలను పాటించి నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతముగా, తోటి వారికి ఇబ్బంది లేకుండా, చట్టబద్ధంగా జరుపు కోవాలని సూచన చేశారు. ఈ నెల 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలను బహిరంగంగా జరుపు కొనుటకు అనుమతులు లేవు. వ్యాపార సంస్థలు నూతన సంవత్సర వేడుకలను వారి వారి కార్యాలయం లోపల మాత్రమే జరుపుకోవాలి. బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు మరియు మోటార్ సైకిళ్ల పైన మద్యము సేవించి, ముగ్గురు తిరగటం, ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన స్నేక్ డ్రైవింగ్, సైడ్ స్టాండ్ డ్రైవింగ్, మోటారు సైకిళ్ల సైలెన్సర్‌లను తొలగించి, శబ్ద కాలుష్యము చేయుట వంటి చర్యలు చేసే వారిపైన డ్రంకన్ డ్రైవ్ మరియు మోటారు వాహనాల చట్టము ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. నూతన సంవత్సర ఈవెంట్, హోటల్‌లు, క్లబ్‌ల నిర్వాహకులు సంబంధిత పోలీస్ అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతించిన సమయానికి మించి కార్యక్రమాలు నిర్వహించరాదు. అనుమతి లేకుండా, నిబంధనలను అతిక్రమించి నిర్వహించే వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోనబడును. నూతన సంవత్సర వేడుకలలో బహిరంగ ప్రదేశాలలో బాణసంచా కాల్చి ప్రజల భద్రత కు భంగం కల్గించే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోనబడును. డిసెంబరు 31 రాత్రి గుంటూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు, పికెట్‌లను ఏర్పాటు చేసి రాత్రి 10 గంటల నుండి వాహనాలను తనిఖీ చేయడం, స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణములో నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ జరుపుకోవాలి అనే ఉద్దేశ్యంతో పోలీసు డిపార్ట్మెంట్ విధించిన పై నిబంధనలు అందరూ పాటించాలని జిల్లా యస్.పి ఆరిఫ్ హాఫీజ్ కోరారు.

# ఘనంగా దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణ సంస్థ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరు నగరం జేపీసీ రోడ్డులోని స్వర్ణ భారతి నగర్ లో గల దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణ కార్యాలయంలో సంస్థ ఫౌండర్,ఛైర్మన్ డాక్టర్ టి వి రావు అధ్యక్షతన సంస్థ 28వ వార్షికోత్సవ వేడుకలుఘనంగా జరిగాయి. ముందుగా చిరంజీవిస్వర్గీయమాధవి లతవిగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాడాక్టర్ టివి రావు మాట్లాడుతూ.. తన కుమార్తెమాధవి లతదివ్యాంగురాలుగా పుట్టడమే కాకుండా.. ఆమె జీవించి ఉన్నంతకాలం.. ఎంతోమానసిక క్షోభను అనుభవించింది అన్నారు. ఆమె అనుభవించిన మానసిక జీవితం.. తనను ఎంతగానో కలచి వేసిం దన్నా. ఆమె అనుభవించినదీనమైన పరిస్థితి.పడిన వేదనజీవితంలో.. ఏ దివ్యాంగు రాలైన,ఎ టువంటి దివ్యాంగుడైనఅనుభవించకూడదని,ఉద్దేశంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆమెను అనుక్షణం స్మరించుకుంటూ... ఆమె మధురమైన తీపి జ్ఞాపకాలకు గుర్తుగాజ్ఞాపకార్థముగా.. దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణ సమస్తనుఏర్పాటు చేయబడింది అన్నారు.చిరంజీవి మాధవి లత ఈ లోకాన్ని విడిచి..దేవుని చెంతకు చేరిన డిసెంబర్ 30వ తేదీని.. సంస్థ వ్యవస్థాపక దినోత్సవం గా చేసు కొని గత 28 ఏళ్లుగా ఈ కార్యక్రమాలనుచేపట్టడం జరిగింది అన్నారు.జీవితమంటే.. ఒక అర్థం పరమార్థం ఉండాలని గ్రహించి .. ప్రతి మనిషి.. భగవంతు స్వరూపులేననినిభావించి.. భగవంతుడు కల్పించిన అవకాశాన్ని ప్రేమతో స్వీకరించిమంచి సర్వీసును అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణను పొందిన వారిలో.. కొందరు వారి కి ఉన్న సమస్యను పూర్తిగా మరిచిపోయి.. వాళ్ల కాళ్ల పైనవాళ్లు బ్రతికేలాగఉన్నారంటే.. జీవితంలో ఇంతకన్నా.. మంచి సర్వీస్ ఏముందని అనుకునే వాడిని అన్నారు. ఈవేడుకలను పురస్కరించుకొని నలుగురు దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.అదేవిధం గా... శ్రీ శారదా నికేతన్నులు నందు,ఓరియం టల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 15 బెంచిలను ఉచితముగా అందించడం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో.. వారి సంస్థ తరఫున అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, సెంట్రల్ జీఎస్టీకమిషనర్ విల్సన్,సెంట్రల్ జీఎస్టీ, ఎక్సైజ్ స్మెతపద్మజ, వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి ధర్మతేజ్, మాజీ కార్పొరేటర్ అడకా శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి,వికాసఇనిస్టిట్యూట్ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దళితుల హక్కులను కాలరాసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి



**నందిగామ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణం లోని మధిర ఆర్చి రోడ్ ఆర్ ఎస్ గార్డెన్స్‌లో శనివారం దళితులపై జరుగుతున్న అరాచకాలను అన్యాయాలను నిరసిస్తూ దళితుల ఆత్మగౌరవం కోసం,అభివృద్ధి కోసం సిబిఎన్ ఫోరం, కేశినేని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత గళం"కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులువర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులునక్కా ఆనందబాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు వంగలపూడి అనిత, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, కేసినేని ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని), తిరువూరు ఇన్చార్జి దేవదత్, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ఎస్సీ సెల్ నేతలు సిబిఎన్ ఫోరం సభ్యులతో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నా ఎస్సీ నా ఎస్టి నా బిసి అంటూ దళితుల జీవితాలను పూర్తిగా అంధకారంలోకి నెట్టిన ఘనుడు జగన్ రెడ్డి అని అన్నారు.ఈ నాలుగున్నర ఏళ్లలో రాష్ట్రంలో దళితులపై అనేక దాడులు, అఘాయిత్యాలు,దళితులకు ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది.రాష్ట్రంలో మహిళలపై జరిగిన అన్యాయాలకు సాక్షాత్తు హోమ్ మినిస్టర్లు మహిళలు అయ్యుండి కూడా ఏ ఒక్క బాధిత కుటుంబానికి న్యాయం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు.బహుశా దేశంలోనే దళితులపైనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన గొప్ప ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అన్నారు.ప్రభాకర రావు పేదవాడికి కష్టమంటే రాత్రి పగలు తేడా లేకుండా శ్రమించిన గొప్ప మానవతావాది,తంగిరాల సౌమ్య హయాంలో నియోజకవర్గ అభివృద్ధి పరుగులు పెట్టింది.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సబ్సిడీ లోన్లు, దళితులకు కార్లు అందించారు.అధికార పార్టీ నేతలు నియోజకవర్గాన్ని దోచేశారు. ఉపేక్షించడం నేరం ఓటు అనే ఆయుధంతో వచ్చే ఎన్నికలలో వారికి సరైన గుణపాఠం నేర్పాలి.ఈరోజు దళిత గళం సభ ఇంతటి విజయవంతం కావడానికి తోడ్పాటును ఇచ్చిన సీబీఎన్ ఫోరం సభ్యులు సునీత, జెనిక్స్ అమర్, చక్రవర్తి, మురళీకృష్ణ,కిరణ్, శైలజ, శ్రీధర్, ప్రసన్న, కిషోర్, హరీష్, రాకేష్ లకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.రాష్ట్రం బాగుండాలంటే సైకో పోవాలి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా మన విద్యా వ్యవస్థ

**- ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ -**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కవులూరు, వెలగలేరు జిల్లా పరిషత్ హై స్కూల్స్ లో జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక సౌజన్యంతో అందిస్తున్న స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి. కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని స్థానిక ప్రజాప్రతిని నాయకులతో కలిసి స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారుఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూమన రాష్ట్ర విద్యా వ్యవస్థలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని, నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారని, ప్రతి విద్యార్థి చదువుకోవాలనే గొప్ప సంకల్పంతో మన ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి బడికి పంపిన విద్యార్థి తల్లి ఖాతాలో 15,000 రూపాయలు అమ్మఒడి పథకం ద్వారా అందిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మందా జక్రదర రావు, వైస్ ఎంపీపీ ఈలప్రోలు తేజ శ్రీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల పేరుతో పిచ్చి వేషాలు వేస్తే చర్యలు తప్పవు : డీఎస్పీ శ్రీకాంత్

**నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్న డీఎస్పీ**



**గుడివాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద లేదా పోలీసులు అనుమతించిన చోట్ల సంతోషంగా జరుపుకోవాలని గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్ సూచించారు. వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడిపితే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు 31వ తేదీ అర్ధరాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో విధుల్లో ఉంటూ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారని డిఎస్పి వివరించారు. ఆర్భాటాలకు పోయి అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి పిచ్చి వేషాలు వేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీకాంత్ హెచ్చరించారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు శ్రీకాంత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## వైసీపీ యూత్ అధ్యక్షునిగా కొర్లపాటి అశోక్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షునిగా ఈలప్రోలు గ్రామానికి చెందిన కొర్లపాటి అశోక్ నియమితులయ్యారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుని కొర్లపాటి అశోక్ శనివారం ఐతవరం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవిని అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అశోక్ కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా సురేష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జి.కొండూరు మండల శాఖ అధ్యక్షునిగా ఇటీవల నూతనంగా నియమితులైన సూదిరెడ్డి సురేష్ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుని ఐతవరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవిని అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సురేష్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మందిర్ పరిక్రమ ప్రకల్ప ప్రారంభోత్సవానికి హాజరుకండి



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ఒడిశా రాష్ట్రం పూరిలో జనవరి 17న జరిగే శ్రీ మం దిర్ పరిక్రమ ప్రకల్ప ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఒడిశా రాష్ట్ర ఉత్సవ కమిటీ అధికారులు శని వారం నగరంలోని క్యాంపు కార్యాల యంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావును కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్ర అడిషనల్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హిమాన్షుభూషణ్ సమరత్ తో కూడిన కమిటీ సభ్యు లైన సభాయత్ లు జై నారాయణ మహాపాత్ర, మహాకాంత్ మహాపాత్ర, మారబ్బ చంద్ర మహా పాత్రలు ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కు అందిస్తూ జనవరి 17వ తేదీన ఒడిస్సా రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ మందిర్ పరిశ్రమ ప్రకల్పను రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పాట్నాయక్ ప్రారంభిస్తారన్నా రు. ఆలయ విశేషాలను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ రూ.331.28 కోట్ల రూపాయల నిధులతో పూరి జగన్నాథ స్వామి ఆలయానికి 75 కిలోమీటర్లు వ్యాసార్థంలో శ్రీ మందిర్ పరిక్రమ ప్రకల్ప లో భక్తులకు ఆధునిక వసతులు కల్పించారని అన్నారు. శ్రీ మందిర్ రిసెప్షన్ సెంటర్ లో ఆరువేల మంది భక్తులకు వసతి కల్పించే సౌకర్యాన్ని కల్పించారని ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు వివరించారు.

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసిన కేశినేని చిన్ని



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని వారి నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర దిగ్విజయం అయినా సందర్భంగా నారా లోకేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపిన్నట్లు, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ పరిధిలోని నియోజ కవర్గాలలో జరుగుతున్న కార్యక్రమాలు గురించి వివరించిన్నట్లు కేశినేని చిన్ని పేర్కొన్నారు.

## గుడివాడ సీసీఎస్ పోలీస్ స్టేషన్ పై అవినీతి ఆరోపణలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** దొంగిలించిన సొమ్ము రికవరీలో జిల్లాలోనే పేరుగాంచిన గుడివాడ సీసీఎస్ పోలీస్ స్టేషన్ పై అవినీతి ఆరోపణలు ముసురు కున్నాయి. ఒక హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెండ్ కు గురికాగా, రైటర్ నాగాయలంక పీఎస్ కు బదిలీ అయినట్టు తెలిసింది. ఓ రికవరీ కేసులో హెడ్ కానిస్టేబుళ్ళు కొలుసు శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కుమారస్వామిపై అవినీతి ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ జాషువా వీరిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. రైటర్ నాగేశ్వరరావు ను నాగయిలంక పీఎస్ బదిలీ చేసినట్లు తెలిసింది. వీరిపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో దర్యాప్తుకు జిల్లా ఎస్పీ ఆదేశించినట్లు సిబ్బంది చెబుతున్నారు.

## వైసీపీ నేత కుమ్మరి నాగరాజుకు పితృవియోగం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరి నాగరాజుకు పితృవియోగం కలిగింది. కుమ్మరి నాగరాజు తండ్రి కుమ్మరి బాబురావు (73) శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు అనారోగ్య కారణాలతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారుఈ విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ఉదయం కొండపల్లిలోని మృతుడు బాబూరావు నివాసానికి విచ్చేసి ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాబురావు పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ స్కూల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం, జి.కొండూరు గ్రామంలోని శ్రీ శ్రీ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ముఖ్య అతిధిగా పాల్గొని చిన్నారులతో కలిసి కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీ శ్రీ స్కూల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, ఎం ఈ ఓ పజ్జురు నరసింహ రావు,సొసైటీ అధ్యక్షులు వేములకొండ రాంబాబు, స్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.